## కరుణామయుడి బోధనల నుంచి స్ఫూర్తి పొందాలి : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 24, ప్రభాతవార్త :** యేసు క్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని క్రైస్తవ సోదరులకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న క్రిస్మస్ పండు గను పురస్కరించుకుని క్రైస్తవులకు కలెక్టర్ మనుచౌదరి క్రిస్మస్ పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. జీసస్ జన్మదినాన్ని క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండు గను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగ భావించి ఘనంగా జరుపుకుంటారని కలెక్టర్ అన్నారు. జీసస్ కరుణమయుడుగా, దయామయుడుగా అందరి ఆరాధనలు అందుకుం టున్నారని అన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం కలిగి ఉండటమే యేసుక్రీస్తు అందరికి ప్రభోదించారని దీనిని అందరు అనుసరించాలని కలెక్టర్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



కలెక్టర్ మనుచౌదరి



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త




ఈనెల 25న క్రిస్మస్ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ప్రధాన చర్చిలు కొత్త శోభ సంతరించుకున్నాయి. పలుచోట్ల విద్యుత్ దీపాలంకరణ, నక్షత్రాల అలంకరణతో ముస్తాబ య్యాయి. పలు పట్టణాల్లో దుకాణాల వద్ద క్రిస్మస్ సందడి కనిపించింది.





మెదక్ జిల్లాలకు తరలిస్తున్న చెరకు దిగుబడి

# అటకెక్కిన హామీలు

**ఎత్తేసిన షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించటంలో పాలకుల విఫలం**

**క్రషింగ్ కోసం మెదక్ జిల్లా ఖండసారికి వెళ్లాల్సిందే..**

**రవాణా ఖర్చుల భారంతో నష్టాల బాటలో రైతులు**

**గణనీయంగా తగ్గిన చెరకుసాగు- ఇప్పటికైనా హామీ నెరవేర్చాలని డిమాండ్**

**మర్పల్లి డిసెంబరు 24 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లాలో షుగర్ ఫ్యాక్టరి లేకపోవడంతో చెరుకు సాగు గణనీయంగా తగ్గింది. చెరకు సాగు చేసినా అమ్ముకునే వీలు లేకుండ పోవడంతో చెరుకు సాగును తగ్గించారు. ప్రస్తుతం జిల్లాలో సాగు చేస్తున్న చెరకు పంట అమ్ముకోవాలంటే మెదక్ జిల్లాలోని గణెష్ ఖండసరి షుగర్ ఫ్యాక్టరీకి తలించడంతో రవాణ చార్జీలు అధికమవుతున్నాయని రైతులు అంటున్నారు. గతంలో సాగునీరున్న ప్రతి రైతు చెరకు సాగు చేసేవారు వికారాబాద్ జిల్లాలోనే 5 ప్రైవేట్ షుగర్ ఫ్యాక్టరీలు ఉండేవంటే జిల్లాలో చెరకు పంట సాగు ఏ విధంగా ఉండేదో అర్థమవుతుంది. మర్పల్లి, సిరిపూరం, మొమిన్‌పేట్, వికారాబాద్‌లోని ఎన్నెపల్లి, బంటారం మండలంలోని తోర్మమిడితో పాటు పొరుగు జిల్లా సదాశివపేట్‌లో షుగర్ ఫ్యాక్టరీలు ఉండేవి. వికారాబాద్, నవాబ్‌పేట్, మొమిన్‌పేట్, బంటారం సరిహద్దు మండలాలు, కుంచారం, కోహీర్, పలు గ్రామాల్లో చెరుకు పంట అదికంగా సాగు చేసేవారు. చెరుకు పంట చేతికి రావడానికి సంవత్సర కాలంపడుతుంది. చెరకు పంట సాగుతో రైతులకు మంచి ఆదాయం వచ్చేది క్రమేణ వర్షబావ పరిస్థితులు భూగర్బ జలాలు తగ్గిపోవడం సాగునీరు అందకపోవడంతో చెరుకు సాగు తగ్గుతూ వచ్చింది. దానితో ఫ్యాక్టరీలన్నీ మూతపడి పోవడంతో చెరకు సాగు పట్ల రైతుల ఆసక్తి తగ్గింది. చెరుకు సాగు చేసిన ఫ్యాక్టరీ సౌకర్యం లేకపోవడంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు ఆసక్తి చుపుతున్నారు. జిలాలో షుగర్ ఫ్యాక్టరీ లేకపోవడంతో పండించిన చెరుకు పంటను అమ్ముకోవాలన్న పడరాని పాట్లు పడు తున్నామని, జిల్లాలో ప్రభుత్వ షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. గత టిడిపి, కాంగెస్ ప్రభుత్వాలు నాటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్‌లో ప్రభుత్వ షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని నాయకులు పలుసార్లు హామీలు ఇచిన నేటికి నెరవేరలేదని మండిపడుతున్నారు.

# కలెక్టరేట్ వద్ద పెన్షనర్ల ధర్నా

**బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్**




ఆందోళన వ్యక్తం చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 24, ప్రభాతవార్త :** రిటైర్డ్ అయిన వారికి పదవీ విరమణతో రావాల్సిన (బకాయిలు) ప్రయోజనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రిటైర్డ్ ఉద్యోగ పెన్షనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు తమకు రావాల్సిన గ్రాట్యుటీ బిల్లులు పెండింగ్ బకాయిలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వారు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యచరణ సమితి (జెఎసి) మేడ్చల్ జిల్లాకు చెందిన సభ్యులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. తమకు జిపిఎఫ్, గ్రాట్యుటీ, గ్రూపు ఇన్స్‌రెన్స్, ఇతరత్రా పదవీ విరమణ చేసిన తరువాత రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024ఏప్రిల్ నుంచి పదవీ విరమణ పొందిన వారు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో సుమారు 400మంది వరకు ఉద్యోగులు, ఉపాద్యాయులు పదవీ విరమణ చేయటం జరిగిందని, అయితే పదవీ విరమణ చేయగానే రావాల్సిన పెన్షనరీ బెనిఫిట్స్ సకాలంలో అందక అప్పులు చేయటం, ఇఎంఐలు చెల్లించలేకపోవటం, పిల్లల వివాహాలు చేయలేక పోవటం, చదువులు మధ్యలో ఆగిపోవటం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రిటైర్ అయిన వారు రావాల్సినవి బకాయిలు అందక ఆత్మహత్యలు చేసుకుంటూ ఉండగ, మరి కొందరు వృద్యాప్యంతో అనేక రకాల అనారోగ్యంతో ఆసుపత్రుల పాలై ఖర్చులు భరించలేక కొందరు, రుగ్మతలు వికటించి అసువులు బాసినవారు మరికొందరు ఉన్నారని అన్నారు. వీటి అన్నింటికి కారణం రాష్ట్ర ప్రభుత్వం పెన్షనరీ బెనిఫిట్స్ గత 20నెలల నుంచి చెల్లించకపోవటం దారుణమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన వారికి గత 20నెలల నుంచి ఒక్కొక్కరికి సుమారు 40లక్షల నుంచి 80లక్షల రూపాయల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. గత ఏడాది నుంచి సుమారు 14వేల మంది వరకు రాష్ట్ర వ్యాప్తంగ రిటైర్డ్ అయిన వారు ఉన్నారని, వీరందరికి బకాయిలు చెల్లించాల్సి ఉందని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రిటైర్డ్ ఉద్యోగులందరికి బెనిఫిట్స్ బిల్లులు అన్ని కూడ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రిటైర్ పెన్షన్‌దారులకు పదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రభుత్వం స్పందించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు దిగుతామన్నారు. తెలంగాణలోని 33జిల్లాల జెఎసి ఆధ్వర్యంలో ఆయా కలెక్టరేట్ల వద్ద నిరసన, ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల టిజి పెన్షన్‌దారుల జెఎసి జిల్లా నాయకులు పి.శివచరణ్, పెద్ద రమేశ్, బాలమురళి, సుదాకర్‌రెడ్డి, పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉపాద్యాయులు ఉన్నారు.

అడ్డ దిడ్డంగా నిలిపినా

# అడిగే వారే లేరు..!

**ఇరుకు రహదారిలో భారీ వాహనాలు అక్రమ పార్కింగ్**

**ట్రాఫిక్ సమస్యలు వేధిస్తున్నా ప్రేక్షకపాత్ర**

**నందిగామ, డిసెంబరు 24, ప్రభాతవార్త :** ప్రయాణ మంటేనే ప్రాణ సంకటంగా మారిన అంతిరెడ్డిగూడ వెళ్లే రహదారి ప్రక్కన్న భారీ వాహనాలు నిలపడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అసలే ఇరుకుదారి ఆపై లారీలు, కంటైనర్‌లు, టిప్పర్‌లు నిలపడంతో వచ్చిపోయే వాహనదా రులకు ఇబ్బందులు ఎదురవుతు న్నా యని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతిరెడ్డి గూడ వెళ్లే దారిలో ఉన్న ఐరన్ పరిశ్రమకు ఐరన్ స్క్రాప్ తరలించే క్రమంలో ఇనుప చు వ్వలు, మొలలాంటి మేకులు రహ దారిపై పడి వచ్చిపోయే వాహనాలకు గుచ్చుకొని టైర్ పంచర్ అవుతూ వాహదారులకు ఇబ్బందులు తలెత్తు తున్నాయని ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కన అడ్డగోలుగా వాహనాలు నిలిపిన సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబం ధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




అంతిరెడ్డిగూడ వెళ్లే దారిలో నిలిపిన లోడు లారీలు



# కనవేమిరా.. రామా?



దేవాలయ భూముల్లో గోదాము కోసం షెడ్డు నిర్మించిన దృశ్యం

## దేవరయాంజాల్‌లో సీతారామస్వామి ఆలయ భూములు అన్యాక్రాంతం

**సర్వేనెంబరు 708లో యథేచ్ఛగా గోదాముల నిర్మాణం**

**అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం**

**నామమాత్రంగా హెచ్చరిక బోర్డు ఏర్పాటుతో సరి**

**బోర్డు తొలగించి నిర్మాణాలు కొనసాగిస్తున్న అక్రమార్కులు**

**కలెక్టర్ జోక్యం చేసుకోవాలని భక్తుల వేడుకోలు**

**మేడ్చల్ జిల్లా ప్రతి నిధి, డిసెంబరు 24, ప్రభాతవార్త :** దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామస్వామి దేవాలయ భూములలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ అధికారులు నామమాత్రంగా నోటీసులు ఇచ్చి చోద్యం చూస్తున్నారు. మేడ్చల్ జిల్లాలోని జిహెచ్ఎంసి తూంకుంట సర్కిల్‌లోని దేవరయాంజాల్‌లో శ్రీసీతారామస్వామి ఆలయ భూములు కబ్జాలు అవుతున్నాయని, అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. అక్రమార్కులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కున్నారు అధికారులు. దీంతోపాటు ఇక్కడ నిర్మాణాలు చట్టరీత్యా నేరమంటూ హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటుచేశారు. కొన్ని రోజులు నిర్మాణాలు ఆపినట్టే ఆపి ఆ తర్వాత అధికారులు ఉంచిన బోర్డును తీసేసి యధావిధిగా గోదాముల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఇంతజరుగుతున్నా సంబంధిత అధికారులు తమకు ఏమి పట్టిపట్ట నట్టు వ్యవరించటం విడ్డూరంగా ఉందని స్థాని కులు మండిపడుతున్నారు.

అక్రమ నిర్మాణాలను ఎందుకు అడ్డుకోవటం లేదని ప్రశ్నిస్తున్నారు.

అటు దేవదాయ, ధర్మాదాయశాఖ అధికారులు, ఇటు మున్సిపల్, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపిచడంతో అక్రమార్కుల ఇష్టారాజ్యంగా మారు తోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ దేవాలయానికి వందలాది ఎకరాల భూమి ఉన్నా గత కొన్నేళ్ల నుంచి ఆక్రమణదారుల చెరలో బందీగా ఉంటోందని స్థానికులు విమర్శిస్తున్నారు. దేవరయాంజాల్‌లోని దేవాలయ భూముల్లో సర్వేనెంబరు 708లో అక్రమ నిర్మాణాలపై గత అక్టోబరు నెలలో మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు, జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని, మున్సిపల్ కమిషనర్‌కు ఇచ్చినా నోటీసులు ఇవ్వటం తప్ప ఆ అక్రమ నిర్మాణ పనులు మాత్రం ఆపటం లేదని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి దేవాలయ భూముల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరుతున్నారు.

**షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ**

## ఇంకెంతకాలం?

**ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?**

**స్థానికుడి వినూత్న నిరసన**



చౌరస్తాలో ప్లకార్డ్ ప్రదర్శిస్తున్న రాము

**షాద్‌నగర్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు కూత పెట్టు దూరంలో ఉన్న షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో రోడ్డు విస్తరణ పనులు లేక ప్రజల ప్రాణాలు పోతున్నాయని, ఇంకా ఎంతమంది ప్రాణాలు పోతే చౌరస్తాను. విస్తరిస్తారని అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నాడు షాద్‌నగర్ పట్టణ పౌరుడు ఆర్.ఎన్ రాము. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో ఆర్.ఎన్ రాము వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చౌరస్తాను విస్తరణ చేయండి మహాప్రభో, కాపాడండి మా ప్రాణాలను అంటూ ప్లకార్డులను ప్రదర్శించి అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీశాడు. గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోయాయని, ఇటీవల పట్టణానికి చెందిన తండ్రి కూతుర్లు మచ్చేందర్, మైత్రిలు గత జులై 26న నడి చౌరస్తాపై దుర్మరణం పాలయ్యారని, ఇంకా ఎంతోమంది ప్రాణాలు పోయాయని కొంతమందికి క్షతగాత్రులై అంగ వికలాంగులు అయ్యారని ఇంత జరుగుతున్న స్థానిక మున్సిపాలిటీ ఇతర శాఖల అధికారులు ఏమాత్రం ప్రతిస్పందించడం లేదని ఆర్.ఎన్ రాము మిగతా 2లో

# సిఎంతో ముఖాముఖీ




కోస్గీ సన్మాన సభలో మాట్లాడుతున్న సర్పంచ్ దత్తాత్రేయరావు

**చిన్ననందిగామ సర్పంచ్ దత్తాత్రేయరావుకు ఛాన్స్**

**రూ.2.95 కోట్లతో రోడ్ల పనులు కొనసాగుతున్నాయని వెల్లడి**

**సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని వివరణ**

**కొడంగల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలు గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందించేందుకు కృషి చేస్తానని మండలంలోని చిన్న నందిగామ సర్పంచ్ దత్తాత్రేయరావు అన్నారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గీ మండల కేంద్రంలో లక్ష్మీనర్సింహ గార్డెన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఇద్దరు సర్పంచ్‌లకు ప్రసంగించేందుకు అవకాశం అందించారు. అందులో నారాయణపేట్ జిల్లా కోస్గీ మండలం సర్జఖాన్‌పేట్‌కు చెందిన సర్పంచ్ మౌనికకు, వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని చిన్ననందిగామ సర్పంచ్ దత్తాత్రేయరావుకు అవకాశం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి ఇప్పటికే రూ.2.95 కోట్లతో రోడ్ల పనులు కొనసాగుతున్నాయని, నిరుపేదలైన 31 మంది పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని విద్య, వైద్యం, రేషన్‌కార్డులు ఇలా అన్ని ప్రభుత్వ పథకాలు అందరికి అందించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, పరిగి, తాండూర్, చేవేళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కాలేయాదయ్య, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ రాజేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్, టీపీసీసీ ప్రతినిధి ఎండి.యుసుఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు నందారం ప్రశాంత్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండల పార్టీ అద్యక్షులు నర్సిములుగౌడ్, వెంకట్రావ్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తదితరులు పాల్గొన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్, దుద్యాల, దౌల్తాబాద్ మండలాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్మాన కార్యక్రమంలో నిర్వహించారు.

నియోజకవర్గంలోని కోస్గీ మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ గార్డెన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమానికి ఆయా మండలాలకు చెందిన నూతన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను సీఎం అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న తూంకుంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి

## ఇంటి పన్ను ఆలశ్యం చేస్తే 2శాతం పెనాల్టీ

**శామీర్‌పేట, డిసెంబరు 24, ప్రభాతవార్త :** ఇంటి పన్నుల బకాయి పెనాల్టీ రుసుంపై 90 శాతం రాయితీతో చెల్లింపునకు అవకాశం ఉంద ని, బకాయిలు ఉన్న వారు ఇంటి పన్నులు చెల్లించాలని జిహెచ్ఎంసి తూంకుంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి సూచించారు. బుధ వారం శామీర్‌పేట మండలం తూంకుంట సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పన్నుల వసూల్‌పై సిబ్బందితో ఆమె సమీక్ష సమాశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ డిప్యూటీ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను బకాయి ఉన్న వారు వెంటనే ఇంటి పన్నులు బకాయి పెనాల్టీ రుసుం 90శాతం రాయితీతో చెల్లించాలని సూచించారు. తూంకుంట మున్సిపల్ బిల్‌కలెక్టర్లను సంప్ర దించి ఇంటి పన్నుల వివరాలు తీసుకుని చెల్లించే విధంగ పట్టణ ప్రజలకు వివరించాలని సూచిం చారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించనిచో ప్రతి నెల వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని, దయ చేసి ఇంటి పన్నును సకాలంలో చెల్లించాలని సూచించారు. లేకుంటే ప్రతి నెల 2శాతం పెనాల్టీ విధించబడుతుందన్నారు. మున్సిపల్ సర్కిల్ పరిధిలోని ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని, బకాయిలు ఉన్న వారు రాయితీతో ఇంటి పన్నులు చెల్లించాలని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు.

# తగ్గేదేలే



## జిల్లాలో రెచ్చిపోతున్న నేరగాళ్లు

**గతేడాది కంటే 122 కేసులు అధికం**

**3.31 శాతం పెరిగిన నేరాలు**

**మోసాలు, హత్యల సంఖ్యా తగ్గలేదు**

**పెరిగిన పగటిపూట దొంగతనాలు**

**వార్షిక క్రైమ్ నివేదించిన ఎస్‌పి మెహ్రా**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో నిరుడుతో పోల్చుకుంటే ఈ యేడాది నేరాల సంఖ్య స్వల్పంగా పెరిగినా దొంగతనాలు గణనీయంగా తగ్గిపోయాయి. 2024లో నమోదైన కేసుల కంటే ఈసారి 3.31 శాతం అదనంగా పెరిగాయి. నిరుడు 3691 కేసులు నమోదవగా, 2025 జనవరి నుంచి నవంబరు వరకు 3813 కేసులు నమోదైనట్లు ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు. నిరుడు కంటే అదనంగా 122 కేసులు అధికంగా నమోదు చేసినట్లు తెలిపారు. బుధవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వార్షిక నివేదికను వివరించారు. ఈసారి హత్యలు, మోసాల సంఖ్య పెరిగాయి. 2024లో 22 హత్య సంఘటనలు చోటు చేసుకోగా ఈసారి 25 హత్యలు జరిగాయి. మోసాలు కూడా అధికంగా జరిగినట్లు కేసులు నమోదైనాయి. నిరుడు 244 చీటింగ్ కేసులు నమోదుగా ఈసారి 279 కేసులైనాయి. హత్యాయత్నం కేసులు కూడా పెరిగాయి. అయితే, రాత్రిపూట దొంగతనాలు గణనీయంగా తగ్గడం విశేషం. నిరుడు రాత్రిపూట దొంగతనాలు 87 చోటు చేసుకోగా ఈసారి 68 మాత్రమే జరిగాయి. సాధారణ దొంగతనాలు కూడా నిరుడు 163 జరిగాయి. ఈసారి 137 కేసులు నమోదైనాయి. అయితే, పగటిపూట దొంగతనాలు నిరుడుతో పోల్చుకుంటే అదనంగా 7 సంఘటనలు జరిగాయి. ఈసారి 20 పగటిపూట దొంగతనాలు జరిగినట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. దారి దోపిడీలు, దోపిడీలు కూడా స్వల్పంగా పెరిగాయి. ఇలా ఉండగా జిల్లాలో జరిగిన 462 నేరాలకు సంబంధించి న్యాయస్థానం శిక్షలు విధించింది. అందులో యావజ్జీవం, జైలు శిక్షలు, జరిమానాలు విధించడం గమనార్హం. పలు కీలకమైన కేసుల పరిశోధనలో జిల్లా పోలీసులు ముందడుగు వేశారు. నేరాల ఆధారంగా శిక్షలు కూడా అమలైనాయని ఎస్పీ వివరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వాటితో పాటు బాలకార్మికులకు విముక్తి, పోక్సో చట్టం, మహిళల రక్షణ, బాల్య వివాహాల నిర్మూలన తదితర వాటిపై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.

## ఆమనగల్లు బస్టాండ్‌లో దొంగల భయం

**ఆమనగల్లు, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఆమన గల్లు బస్టాండులో ప్రయాణికులకు దొంగల భయం చుట్టుకుంది. తరచూ దొంగతనాలు జరుగు తుండడంతో ప్రయాణికుల భయానికి కారణ మవుతోంది. గుర్తు తెలియని వ్యక్తులు సెల్‌ఫోన్లు, బ్యాగులు, డబ్బులు తస్కరిస్తున్నారు. బస్టాండు ఆవరణలో భద్రత చర్యలు లేకపోవడంతో ఏళ్ళ తరబడిగా ప్రయాణికులు దొంగతనాల బారిన పడుతున్నారు. రద్దీగా ఉండే బస్సులే లక్ష్యంతో ప్రయాణికులను ఎంచుకుని వారిని ఉద్దేశపూ ర్వకంగా ముందుకు తోసుకుంటూ వారి దృష్టిని మరల్చి తమ పని కానిస్తున్నారు. క్రమంలోనే డిసెంబరు 22న మాడ్గుల మండలం అజిలాపురం గ్రామానికి చెందిన మిగతా 2లో



## బిజెపి నుండి మేడిగడ్డ మాజీ సర్పంచ్ సస్పెండ్

**ఆమనగల్లు, డిసెంబరు 24, ప్రభాత వార్త:** కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డిజిల్లా ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా మాజీ సర్పంచ్ అమర్ సింగ్‌ను బిజెపి పార్టీనుంచి సస్పెండ్ చేసినట్లు బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరేటి నరసింహ అన్నారు. గత కొంతకాలంగా అమర్ సింగ్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడమే అందుకు సస్పెండ్ కారణమని ఆయన వివరించారు. బుధవారం ఆమనగల్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి నరసింహ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి పార్టీలో స్థానం ఉండదని తెలిపారు. విచారణలో అమర్‌సింగ్ వ్యవహారశైలి పార్టీ నిబంధనలకు భిన్నంగా ఉండడంతో అందుకు సభ్యత్వాన్ని రద్దు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావుని కోరినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ రూరల్ మండలం అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు, శేఖర్, రవి రాథోడ్ మరియు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలి

**విద్యార్థులు పరిశోధనలవైపు ప్రేరణ పొందేలా అధ్యాపకులు కృషి చేయాలి**
**మహాత్మాగాంధీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్**



హాజరైన నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఖాజా అల్తాఫ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 24, ప్రభాత వార్త:** విద్యార్థులను పరిశోధనల వైపు ప్రేరేపించేవిధంగా అధ్యాపకులు కృషి చేయాలని మహాత్మాగాంధీ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ అన్నారు. పోచారం సర్కిల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ నెక్స్ట్ జనరేషన్ ఎమర్జింగ్ మేటీరియల్ 2025 ( ఐసీఓఎన్‌జీఈఎం ) సదస్సు ముగింపు సమావేశం బుధవారం జరిగింది. రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ ముగింపు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలని అన్నారు. అనురాగ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అర్చన మంత్రి మాట్లాడుతూ వాతావరణాన్ని మెరుగుపరచడానికి పరిశోధనలు జరుగాలని అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన సదస్సు ద్వారా విద్యార్థులు ఎంతో పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారని అన్నారు. తమ యూనివర్శిటీలో భౌతికశాస్త్ర విభాగం నుండి ఇలాంటి సమావేశాలు మరిన్నీ జరిగేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంవి. రమణ, ఎంఎస్. రెడ్డి, కన్వీనర్లు డాక్టర్ శ్వేత, సమీరాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కసిరెడ్డిని కలుసుకున్న మేడిగడ్డతండా పంచాయతీ పాలకవర్గం

## మేడిగడ్డతండ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**ఆమనగల్లు, డిసెంబరు24, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాలో మౌలిక వసతుల కల్పనతోపాటు తండా అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధికి పాటుపడాలని గ్రామపంచాయతీ పాలకవర్గం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరింది. సిసి రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ళు, అండర్ డ్రైనేజి వంటి సౌకర్యాలను వారు కోరారు. బుధవారం మేడిగడ్డ పంచాయతీ సర్పంచు రాజేశ్వరిమల్లేశ్, ఉపసర్పంచు విజయ్‌రాథోడ్‌లు తమ వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈమేరకు వారు తండాలోఎదురవుతున్న పలు సమస్యలు, అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు గురించి వివరించారు. తండా అభివృద్ధిలో ఎమ్మెల్యే తోడ్పాటు ఎంతైనా అవసరమని కోరారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మేడిగడ్డ తండాను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి మేడిగడ్డతండా పంచాయతీని మండలంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామని సర్పంచు రాజేశ్వరిమల్లేశ్‌నాయక్, ఉపసర్పంచు విజయ్‌రాథోడ్ తెలిపారు. కార్యక్రమంలో మల్లేశ్, జయేందర్, సీత, కవిత, సీతారాం, భారతీ, దేవేందర్, తావుర్య తదితరులు ఉన్నారు.

## వృద్ధుడు మృతి ఆర్థిక సాయం

**తలకొండపల్లి, డిసెంబరు24, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన ధర్వుల లక్ష్మయ్య(70), అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన లక్ష్మయ్య గత కొంతకాలంగా ఆరోగ్యానికి గురి కావడంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయాన్ని జర్న లిస్ట్ నాయకుడు దరువుల శంకర్, మాజీ ఉపసర్పంచ్ షానమని నరేష్ రాజ్ ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వ్యక్తిగతంగా అతని కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శానమని నరేష్ రాజ్, వార్డు సభ్యులు దరువుల యాదయ్య, బి ఆర్ఎస్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు మార్చమల్లయ్య, మృతుని భార్య సాలమ్మ, కుటుంబ సభ్యులు సుజ్జివ, మల్లయ్య నాయకులు గోపాల్, రమేష్, అశోక్, శశికళ, ప్రేమలత, సంతు, పాండు, గణేష్, బంటు మహేష్, రాజు, చెన్నయ్య, తదితరులు ఉన్నారు.



ఆర్థిక సాయం చేస్తున్న నాయకులు

## వ్యక్తి మృతి పలువురు ఆర్థిక సాయం

**తలకొండపల్లి, డిసెంబరు24, ప్రభాతవార్త:**తలకొండపల్లి బదనాపూర్‌లో తోటపల్లి వెంకటయ్య మరణించడం జరిగింది.నాయకుల ద్వారా తెలుసుకున్న మ్మిషన్ భగీరథ మాజీ వాయిస్ చైర్మెన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,.. ..తలకొండ పల్లి ఉప్పల వెంకటేష్ , 3000/ రూపాయలు మరియు నాయిని లక్ష్మీ క్రాంత్ 2000 రూ, ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ నూకం కోటిశ్వర్ ముదిరాజ్ , వార్డ్ మెంబర్స్ ఇటమోని వెంకటేష్, లక్ష్మీ క్రాంత్, కుమార్,విఠల్, రవికుమార్, దేవేందర్, మల్లేష్,లింగం, మహేష్, కృష్ణ,శేఖర్,నారాయణ,తదితరులు పాల్గొన్నారు..

# డంపింగ్ యార్డు నిర్మాణానికి షురూ

**-భూమి పూజతో పనులకు ప్రారంభం**
**- ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం..**
**-కొందుర్గు సర్పంచ్, ఉప సర్పంచ్**



**కొందుర్గు, డిసెంబరు 24, ప్రభాత వార్త:** కొందుర్గు గ్రామ పంచాయతీ పరిధిలో నూతన డంపింగ్ యార్డు నిర్మాణానికి పాలకవర్గం శ్రీకారం చుట్టింది. గ్రామంలో ఇప్పటివరకు వినియోగంలో ఉన్న పాత డంపింగ్ యార్డు స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కేటాయించడంతో, చెత్త నిర్వహణకు ప్రత్యామ్నాయంగా నూతన డంపింగ్ యార్డుకు అవసరమైన స్థలాన్ని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో నూతనంగా ఏర్పాటైన కొందుర్గు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతన డంపింగ్ యార్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్ హాజరై భూమి పూజచేసి పనులకు అధికారికంగా ప్రారంభం పలికారు. ఆయన మాట్లాడుతూ గ్రామఅభివృద్ధిలో భాగంగా చెత్త నిర్వహణ అత్యంత కీలకమని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం ఆధునిక డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో స్వచ్ఛత పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ డంపింగ్ యార్డు దోహదపడుతుందన్నారు.
గ్రామ పంచాయతీ కార్యదర్శి జె. సురేఖ మాట్లాడుతూ... నూతన డంపింగ్ యార్డు ఏర్పాటుతో చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి నిల్వ చేసే అవకాశం ఏర్పడుతుందని, దీంతో గ్రామంలో దుర్వాసన, ఈగలు, దోమల సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. చెత్త నిర్వహణలో గ్రామస్తుల సహకారం కూడా అత్యంత అవసరమని ఆమె విజ్ఞప్తి చేశారు.
డిప్యూటీ సర్పంచ్ చిప్ప చంద్రశేఖర్ మాట్లాడుతూ... గతంలో డంపింగ్ యార్డు కారణంగా ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, ఈసారి పూర్తిగా ప్రణాళికాబద్ధంగా నూతన యార్డును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం పాలకవర్గం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొని అభివృద్ధి కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా తీసుకున్న ఈ కీలక నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, నూతన డంపింగ్ యార్డు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
నూతన డంపింగ్ యార్డు నిర్మాణంతో కొందుర్గు గ్రామం పరిశుభ్రతలో మరింత ముందడుగు వేస్తుందని, భవిష్యత్తులో ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఇది మార్గం సుగమం చేస్తుందని స్థానికులు

## మేడ్చల్ జిల్లా పిఆర్‌టియుటిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పిఆర్‌టియుటిఎస్ క్యాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి పింగలి శ్రీపాల్‌రెడ్డి



రామలింగేశ్వరస్వామి సన్నిధిలో ఎంఎల్‌సి పింగలి శ్రీపాల్‌రెడ్డి

**కీసర,డిసెంబరు24,ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరణ కార్యక్రమం కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి సన్నిధిలో బుధవారం జరిగింది.ఈ సందర్భంగా రామలింగేశ్వరస్వామికి పిఆర్‌టియుటిఎస్ సంఘం ఎంఎల్‌సి పింగలి శ్రీపాల్‌రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్,రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు రామోశ్వర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేసి క్యాలెండర్‌ని ఆవిష్కరించారు.ఎంఎల్‌సి పింగలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ పిఆర్‌టియుటిఎస్ సంఘం పటిష్టంగా ఉంటేనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ దిశగా ప్రతి పిఆర్‌టియుటిఎస్ ధృఢ సంకల్పంతో పనిచేయాలన్నారు.ప్రభుత్వం పరిష్కరించాల్సిన ప్రతి సమస్యను ముందుండి సాధిస్తుందని లేని పక్షంలో ఎలాంటి పోరాటాలకైన వెనకాడదని స్పష్టం చేశారు.రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం ఉపాధ్యాయులకు శ్రీ రామరక్ష లాంటిదన్నారు.కావున సంఘాన్ని మరింత బలంగా తయారుచేసుకోవాలని కోరారు.అనంతరం మేడ్చల్ జిల్లా క్యాలెండర్‌తో పాటు 15 మండలాల క్యాలెండర్‌లను ఎంఎల్‌సి,రాష్ట్ర రథ సారధులు కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ,పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ కోమటిరెడ్డి నర్సింహ్మరెడ్డి,పంచాయతీ రాజ్ పత్రిక ప్రధాన సంపాదకులు జగన్‌మోహన్‌రెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణారెడ్డి,యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్,పత్రిక సంపాదకీయ వర్గ సభ్యులు పిచ్చిరెడ్డి,కీసర అధ్యక్షులు చీర యాదగిరి,ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్,వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్**

**కొడంగల్,డిసెంబరు 24, ప్రభాత వార్త:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,2010 కంటే ముందుగా నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, టెట్ పరీక్ష పెట్టడం సరికాదని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూటీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు.బుధవారం కాచిగూడ హైద్రాబాద్‌లో జరిగిన స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణా స్టేట్ రాష్ట్ర ప్రథమ కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని,2025 వేసవి సెలవుల్లో ఎఫ్ఎల్ఎన్,ఎల్ఐపి శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఈఎల్ఎస్ మంజూరీ చేయాలని కోరారు.అలాగే ఎస్ఎస్‌సీ పరీక్షలు 2025న26 షెడ్యూల్ 33 రోజులు షెడ్యూల్‌ను సవరించి యధావిధిగా షెడ్యూల్ ప్రకటించాలని,దీనితో పిల్లలు ఇబ్బంది పడతారని అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 యందు తేది 13,14 డిసెంబర్ 2025 రెండవ శనివారం,ఆదివారం విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసిఎస్ఎస్ మంజూరీ చేయాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షనర్ జిపిఎఫ్ నిధులు టిఎస్‌జిఎల్ఐసి నిధులు సరెండర్ లీవులు తదితర అన్ని రకాల పెండింగ్ బిల్స్‌ను క్లియర్ చేయాలని అన్నారు.ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు బేసిక్ పే కల్పిస్తు రెగ్యులరైజ్ చేయాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న ఐదు డిఎలను వెంటనే ప్రకటించాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా చేస్తా

## నేనున్నానంటూ ఆపన్న హస్తం

**కంటికివెలుగునిచ్చి ఔదార్యం చాటిన రఫిక్ అహ్మద్ పటేల్**

**కేశంపేట,డిసెంబరు 24, ప్రభాతవార్త** : కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన నాగుల చంద్రయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి గత కొంతకాలంగా కంటిచూపు సమస్యతో బాధపడుతుండడంతో జీవితం చీకటి భయంగా మారింది. విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీ అహ్మద్ పటేల్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన నేనున్నానంటూ ఆపన్న హస్తంతో ముందుకు వచ్చి చేయూతనిచ్చారు. తన సొంత ఖర్చులతో కంటికి శాస్త్ర చికిత్స చేయించి వెలుగును పంచేందుకు బుధవారం హైదరాబాదులోని సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో నాగుల చంద్రయ్యకు రఫీఖ్ అహ్మద్ పటేల్ తన సొంత ఖర్చులతో కంటి ఆపరేషన్ చేయించి ఔదార్యం చాటారు ఈ సందర్భంగా నాగుల చంద్రయ్య కుటుంబ సభ్యులు ఆయనకు అభినందించి ధన్యవాదాలు తెలిపారు.



కంటికి చికిత్స చేయించిన కాంగ్రెస్ నాయకుడు రఫిక్ అహ్మద్

**అయ్యప్ప స్వాములకు భక్తి పరిమళాలతో అన్నదానం**
**అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు కలగాలని ప్రార్థించిన జె సుదర్శన్ గౌడ్**

**కొత్తూరు, డిసెంబరు 24, ప్రభాతవార్త;** కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ శివ మారుతి దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్ అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్ పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 41 రోజులపాటు అయ్యప్ప స్వామి మాల ధరించి పవిత్రంగా స్వామి వారి సేవలో కఠిన దీక్షలో నిత్యం పూజ నిర్వహిస్తారు. అలాంటి పవిత్రమైన అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం శ్రీ హరి హర సుతుని ఆశీర్వాదమేనని తెలిపారు. భగవంతుని ఆశీర్వాదంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చింత సాయి తేజేశ్వర్‌కు శ్రీ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు కలగాలని భగవంతుని కోరుకున్నారు. సాయి తేజేశ్వర్ మాట్లాడుతూ, ఈ సన్నిధానంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. భగవంతుని సేవలో మమేకమై నిత్య పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదన్ని ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవ సమితి అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు చారి, కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ గురు స్వామి, స్థానిక నాయకులు చిల్కమారి నరసింహ, తీగపూర్ ఆంజనేయులు, గురుస్వామి, దాసరి నరసింహ, గురుస్వామి, గోపి గురుస్వామి, ఆంజనేయులు గురుస్వామి, పిట్టల శేఖర్ గౌడ్ స్వామి, బైండ్ల శ్రీకాంత్ స్వామి, వంశీ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



అన్నదాత సాయి తేజేశ్వర్‌ను సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములు

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**నందిగామ, డిసెంబరు 24, ప్రభాతవార్త;** నందిగామ మండలం మహిమాన్విత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నందిగామ గ్రామానికి చెందిన కే మధు అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములకు అన్నప్రసాద వితరణ భాగ్యం తనకు లభించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాగృతి నాయకులు

### పాలమూరు ప్రాజెక్టును మాత్రం

## పదేళ్లపాటు పాతరేశారు

**తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి**

**షాద్‌నగర్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** పాలమూరు ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు పాతరేశారని నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారని జాగృతి నాయకులు మడిపడ్డారు.షాద్‌నగర్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ చీమల రమేశ్, జాగృతి సీనియర్ నియోజకవర్గ నాయకులు చలసాని విష్ణుమూర్తి, నాగని ప్రకాశ్ తో కలసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ నినాదంలో నీళ్ళు, నిధులు, నియమకాలు అందులో ఖినీళ్లఖి మొదటి అంశం. కానీ పదేళ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం వెనక్కి తిరిగి చూస్తే దక్షిణ తెలంగాణకు గుండెకాయ వంటి ఖిపాలమూరురంగారెడ్డిఖి ఎత్తిపోతల పథకం కేవలం ఒక రాజకీయ నినాదంగానే ఉండి పోయిందే తప్ప ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి, జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదు బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేశామని చెప్పుకొనే బిఆర్ఎస్.. పాలమూరు ప్రాజెక్టును మాత్రం పదేళ్లపాటు పాతరేశారని వారు మండి పడ్డారు. ఇప్పుడు నిద్రలేసిన బిఆర్ ఎస్ నాయకులు ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై అవలంబిస్తున్న విధానం వల్ల 90 టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు తగ్గించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల వల్ల జిల్లాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది అని మొసలి కన్నీరు కారుస్తు రాజకీయ ఉనికికోసం మభ్యపెడుతున్నరని అన్నారు. బిఆర్ఎస్, బీజేపీతో ఉన్న స్నేహాన్ని కేవలం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారే తప్ప, తెలంగాణ ప్రాజెక్ట్ కు అనుమతుల కోసం ఒత్తిడి చేయలేదని అన్నారు.కేంద్రం పాలమూరు డీపీఆర్ ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని వారు మండిపడ్డారు.



డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

## ఆర్‌ఓబీ నిర్మాణ బిల్లులు విడుదల చేయించండి

**ఘట్‌కేసర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన బిల్లులను విడుదల చేయించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను కోరారు. ఈమేరకు బుధవారం బోడుప్పల్‌లోని వజ్రేశ్‌యాదవ్ నివాసానికి వెళ్లి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఆర్‌ఓబి సమస్యపై చర్చించారు. ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన నిర్మాణం చేపట్టగా బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో పనులు కొనసాగించడానికి కాంట్రాక్టర్ సత్తిరెడ్డి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వంతెన నిర్మాణంకు సంబంధించి కాంట్రాక్టర్‌కు దాదాపు 4 కోట్ల రుపాయలు చెల్లించాల్సి ఉందని ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన వజ్రేశ్‌యాదవ్ ఘట్‌కేసర్ ఆర్‌ఓబీ సమస్యతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించి రావాల్సిన బిల్లులు చెల్లించేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించి నిధులు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని వజ్రేశ్‌యాదవ్ హామీ ఇవ్వడంతో సన్మానించారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఆర్అండ్‌బి ఏఈ రంజిత్‌రెడ్డి, కాంట్రాక్టర్ కొంతం సత్తిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, సహకార సంఘం మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు విబి.వెంకటనారాయణ, సల్లూరి నర్సింగ్‌రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అనాధను చూసి.. ఆశ్రమానికి చేర్చి..**

## ఔదార్యాన్ని చాటిన అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి

**చటాన్ పల్లి వృద్ధాశ్రమానికి మతిస్థిమితం లేని వృద్ధురాలు..**

**షాద్‌నగర్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** ఎముకలు కొరికే చలిలో.. తినడానికి తిండి లేని నిస్సహాయ స్థితిలో.. రోడ్డు పక్కన తల దాచుకుంటున్న ఓ మతిస్థిమితం లేని వృద్ధురాలు.. తన వివరాలు కూడా సరిగ్గా చెప్పలేని దయనీయ స్థితి.. అలాంటి వృత్తురాలిని చూశాడు.. అన్నం పెట్టి ఆకలి తీర్చాడు. ఆపై షాద్ నగర్ శివారులో గల చటాన్ పల్లి వృద్ధాశ్రమానికి తరలించాడు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని అయ్యవారి పల్లి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఇటీవలే ఎన్నికైన గోపాల్ రెడ్డి ఔదార్యం ఇది. గతంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా పేరు తెచ్చుకున్న గోపాల్ రెడ్డి తన గ్రామానికి కూడా సర్పంచ్ కాకముందే ఎన్నో సేవలు అందించాడు. అదే క్రమంలో పట్టణంలోని టీచర్స్ కాలనీలో దీనస్థితిలో కనిపించిన వృద్ధురాలిని వివరాలు అడిగి ఇంటికి చేర్చే ప్రయత్నం చేశాడు. అయితే మాట్లాడే స్థితిలో లేని, మతిస్థిమితం లేని ఆ వృద్ధురాలు తన వివరాలు ఏవి చెప్పలేకపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందజేసి వారి ద్వారా చటాన్ పల్లి వృద్ధాశ్రమానికి ఆమెను తరలించాడు. ప్రస్తుతం ఆమె క్షేమంగా ఉందని, ఒక అనాధ వృద్ధురాలికి సాయ పడగలిగినందుకు సంతోషంగా ఉందని అంటున్నాడు గోపాల్ రెడ్డి.. అయితే ఈ వృద్ధురాలు ఎవరు ఏమిటి సోషల్ మీడియా ద్వారా ఎవరైనా స్పందించి ఆమె ఆచూకీ చెబితే వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పి అవకాశం ఉందని గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు. సహకరించినందుకు పోలీసులకు వృద్ధాశ్రమ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



వృద్ధురాలు గురించి వివరిస్తున్న గోపాల్ రెడ్డి



అనాధాశ్రమంలో చేరిన వృద్ధురాలు



## 20 ఏళ్లుగా అయ్యప్పలకు అన్నదానం చేయడం గొప్ప విషయం : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**గోషామహల్, డిసెంబర్ 24ప్రభాతవార్త:** అయ్యప్ప మాల ధారణ ధరించి శబరిమలైకు వచ్చే అయ్యప్పస్వాములకు, భక్తులకు 8రోజుల పాటు అన్నదానం, అల్పహారం అందచేయడంతోపాటు బాస్ నేతృత్వంలో20 ఏళ్లుగా సేవా కార్యక్రమాలను కొనసాగించడం అత్యంత గొప్ప విషయమని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్‌గురుస్వామి, కార్యదర్శి భద్రేశ్వర్ గురుస్వామి, కోశాధికారి సి.ఏ అనిల్‌నాయర్ గురుస్వామిల నేతృత్వంలో జనవరి 7 నుంచి జనవరి 14వ తేది వరకు శభరిమలలోఇ ఎరుత పూజ, పంబవ్యాలి, దగ్గర నిల్‌కల్ రోడ్డు వద్ద నిర్వహించే అన్నదానానికి సంబంధించిన బ్రోచర్‌ను కేంద్రమం త్రి జి. కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాస్ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే అయ్యప్పస్వాములకు ఆల్పహారం, అన్నదానం, మంచినీటి ప్యాకెట్లను అందచేయడం జరుగుతుందన్నారు. వారం రోజుల పాటు ఉదయం, సాయంత్రం ఆల్పహారం, అన్నదానం నిరంతరంగాకొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ ప్రతినిధులు ఎన్. జగదీష్, కె. సంతోష్, నరేష్‌పటేల్, శ్రీహరి పాల్గొన్నారు.

## సగర సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల నిధులు మంజూరు

**కూకట్‌పల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట సగర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కి పంపిన మంజూరి పత్రాలను జగద్గిరిగుట్ట సగర సంఘం అసోసియేషన్ సభ్యులకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బుధవారం అందజేశా రు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జగద్గిరి గుట్ట సగర సంఘం అభివృద్ధిలో భాగంగా సగర సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు ఎస్డిఎఫ్ ఫండ్స్ ద్వారా మొత్తము పది లక్షల రూపాయల ఎమ్మెల్యే ఫండ్ నుండి మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కి ప్రతిపాదనలు పంపడం జరిగినదని నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్‌ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజల కు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చిన్న చిన్న సమావేశాలు, సభలు, ఫంక్షన్‌లు నిర్వహించుకు నేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్‌ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని, మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని, ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరిస్తానని గాంధీ తెలి యచేశారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, జగద్గిరిగుట్ట సగర (ఉప్పర ) సంఘం నూతన అధ్యక్షులు వేముల సుదర్శన్ సాగర్, ప్రధాన కార్యదర్శి భీమయ్యా సాగర్, కోశాధికారి వెంకట రమణ, స్టీరింగ్ సభ్యులు రాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, గంగాధర్, దయాసాగర్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, బాల్ రాజు, కృష్ణ మురళి, చంద్రశేఖర్, వెంకటేష్, ఆంజనేయులు, చంద్ర మోహన్, శివ సాగర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## కుమ్మరివాడీని పీడిస్తున్న కలుషిత మంచినీరు



కలుషిత నీరు

**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** పాతబస్తీ చాంద్రాయణగుట్ట కుమ్మరి వాడీని గత కొన్ని రోజులుగా కలుషి త నీటి సమస్య పీడిస్తుంది. మంచి నీరు రావాల్సి న నల్లాల నుండి నల్లటి రంగు, దుర్వాసనతో కలుషిత నీరు సరఫరా అవుతుంది. గత కొన్ని నెలలుగా స్థానిక ప్రజలు కలు షిత నీటిని తాగలేక పోతున్నారు. ఈ విషయమై జలమండలి మైసారం సెక్షన్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని బస్తీవాసులు వాపోతున్నారు. చాంద్రాయణగుట్ట గాంధీ విగ్రహం లేన్, కుమ్మరివాడి, హరిజనబస్తీ పరిసర ప్రాంతాలలో రంగుమారిన దుర్గంద వాసనలతో మంచినీరు సరఫరా చేస్తున్నారు. ఎన్నిమార్లు సమస్యను అధికారుల దృ ష్టికి తీసుకువెళ్ళినా ఫలితం లేదని వాపోతున్నారు. ఇటీవల స్థానికులు కొందరు చాంద్రాయణగుట్ట శాసనస భ్యులు అక్బరుద్దీన్ ఒవైసీని సమస్య తీవ్రతను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే రియాసత్‌నగర్ జీఎం జనరల్ మేనేజర్‌కు లేఖ రాశారు. సమస్యను సాధ్యమైనంత తొందర పరిష్కరించాలని సూచించారు. అయితే స్థానిక ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురియవు తున్నారు. ఈ నీటిని తాగి జనాలు అనారోగ్యం బారిన పడుతున్నారు. కొందరు ప్రాంతాల నుండి తాగునీ టిని డబ్బాలలో తెచ్చుకుంటున్నారు. లోప్రెషర్, కలుషితనీరు, సమయ పాలన లేకుండా అస్తవ్యస్త మంచి నీటి సరఫరాపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయా బస్తీవాసులు కోరుతున్నారు.

## వస్తువులు కొనేటప్పుడు అప్రమత్తతతో ఉండాలి

### : రామానుజస్వామి



జ్యోతిప్రకాసనంచేసి సదస్సును ప్రారంభిస్తున్న రామానుజస్వామి, శ్రీనివాసులు, చంద్రకుమార్, శ్రీవల్లి, దైవనిధి తదితర అతిథులు

**రవీంద్రభారతి, డిసెంబరు 24 ప్రభాతవార్త :** వినియోగ దారులు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు తగుజాగ్రత్తల తో అప్రమత్తంగా ఉండాలని ప్రపంచవ్యాప్త వినియోగదా రుల హక్కులు మరియు పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎస్. రామానుజస్వామి సూచించారు. కొంటున్న వస్తువులపై బిల్లుతోపాటు గడువు తేదీని సరిచూసుకోవాలన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం దినోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యం లో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ దేవా సాంబమూర్తి సభాధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సును ముఖ్యఅతిథులు రామానుజస్వామి, జస్టిస్ బి. చంద్రకుమార్, ముఖ్యమంత్రి ఓఎస్‌డి వేముల శ్రీనివాస్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి శ్రీనివాస్, తూనికలు కొలతల అధికారిణి శ్రీవల్లి, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ దైవనిధి తదితరులు పాల్గొని జ్యోతిప్రకాసనం చేసి సదస్సును ప్రారంభించి మాట్లాడారు. దుకాణదారు డు వినియోగదారుల ఉత్పత్తులపై ముద్రించిన గరిష్ట చిల్లర ధర(ఎమ్మార్పీ)పై స్టిక్కర్లను అతికించడం చట్టవిరు ద్ధమన్నారు. ప్రజల్లో చైతన్యం తేవడానికి అవగాహన సదస్సులు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి ఓఎస్‌డి వి. శ్రీనివాసులు మాట్లాడుతూ దుకాణదారుడు ఏదైనా వస్తువులు అమ్మేటప్పుడు ధర్మాన్ని పాటిస్తే ఎలాంటి చట్టాలు అవసరం లేదన్నారు. కొంతమంది లాభాపేక్షతో అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ధర్మాన్ని విడనాడితే ఎన్నిచట్టాలొచ్చినా ఫలితం శూన్యమన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ వినియోగదారుల భారతీయ రక్షణ హక్కు చట్టంలో ప్రాణానికి, ఆస్తికి హాని కలిగించే వస్తువుల సేవల నుండి రక్షణపొందే హక్కుందన్నారు. చట్టంపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సంస్థ చైర్మన్ రామానుజస్వామి వినియోగదారుల రక్షణ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని కోరారు. భారత రాష్ట్రపతి వినియోగదారుల రక్షణ చట్టాన్ని 1986 డిసెంబరు 24న ఆమోదించడంతో జాతీయ వినియోగదా రుల హక్కుల దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు నాగరాజు, వీరభద్రరావు, కె. కె. రాజు, వెంకటేష్, సాయికుమార్, డా. రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎంపి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్న విద్యార్థులు, ఉపాధ్యాయుల దృశ్యం



జేహెచ్‌పీఎస్‌లో కేక్ బేకింగ్ తయారీలో చిన్నారులు.



క్రిస్మస్ వేడుకల్లో భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాల విద్యార్థులు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### హైదర్షాకోట్ గ్రామంలో

**నార్సింగి, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ సర్కిల్ హైదర్షాకోట్ గ్రామంలో ఉన్న ఎస్ఎంపి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. పాఠశాల ఆవరణ అంతా అందమైన క్రిస్మస్ చెట్లు, అలంకరణతో అందంగా ముస్తాబు చేవారు. విద్యార్థులు ఏసుక్రీస్తు జీవిత చరిత్రను తెలిపే నాటికలను ప్రదర్శించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. విద్యార్థులు శాంతాక్లాజ్ వేశధారణలో వచ్చి చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పి. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వేడుకలు జరుపుకోవడమే కాకుండా ఏసుక్రీస్తు సూచించిన బోధనలు ప్రేమ, కరుణ, క్షమ, సేవ భావాలను అలవాటు చేసుకోవాలన్నారు. ఏసు బోధనలు మానవత్వంను పెంచుతాయని తెలిపారు. సాటి వారికి సహాయం చేయడం, అన్ని ప్రాణుల పట్ల ప్రేమను కలిగి ఉండడం ప్రతీ ఒక్కరూ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చంద్రకళ, ప్రిన్సిపాల్ జేసుదాసు, డైరెక్టర్ శ్వేతారెడ్డి, ఎండి భవ్యారెడ్డి, సిఇఓ దివ్యారెడ్డి, హెడ్‌ఆఫ్ స్కూల్ ఆపరేషన్స్ వంశీప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జేహెచ్‌పీఎస్‌లో**

**జూబ్లీహిల్స్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్(జేహెచ్‌పీఎస్)లో బుధవారం ఆర్గానిక్ కేక్ బేకింగ్‌పై చిన్నారులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఛెఫ్ ఈ ఆర్గానిక్ కేక్ విధానాన్ని చిన్నారులకు వివరించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ తయారీ గురించి ఆసక్తి చూపారు.

**భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాలలో**

జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యా భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో క్రిస్మస్ పండుగ ప్రాశస్త్యాన్ని తెలలియజేస్తూ ఏర్పాట్లు చేశారు. క్రీస్తు జననం గురించి చిన్నారులు వేసిన రూపకల్పన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారులు క్రిస్మస్ పండుగ వేషధారణాలతో, శాంటాక్లాజ్‌ల తీరుతో తయారై వచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలతానాయర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వారదర్శనానికి ముస్తాబవుతున్న శ్రీవారి ఆలయం

### 30న వైకుంఠ ద్వారదర్శనం.. లక్ష మంది వచ్చే అవకాశం

**చిక్కడపల్లి డిసెంబర్ 24 (ప్రభాతవార్త ) :** హిందువుల ముఖ్యమైన పండుగలలో వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) ముఖ్యమైన పండుగ. ఈ పర్వదినోత్సవాన్ని ఎంతో పవిత్రమైన దినంగా భావిస్తారు. కాలపరిగణంలో తెలుగువారిది చాంద్రమానం. వైకుంఠ సౌరమాన ప్రకారం జరిపే పండుగ. కర్కాటక సంక్రమణం(దక్షిణాయణ) మకర సంక్రమణం(ఉత్తరాయణం) తదితర పర్వది నాలవలె ఇది కూడా సౌరమానాన్ని అనుసరించి జరిపే పండుగలలో ఒకటి. ధనురాశిలోకి రవి ప్రవేశించిన తర్వా త వచ్చే శుద్ధ ఏకాదశి వైకుంఠ ఏకాదశి. ఇది మార్గశిర మాసంలో కాని పుష్యమాసంలో కాని వస్తుంది. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీమన్నారాయణుని ఉత్తర ద్వారం నుం చి కూడా సేవించుకుంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన ఫలితం ఇస్తుందని పెద్దల వచనము. ఈ రోజు శ్రీమన్నారాయణుని దర్శించిన వారికి పునర్జన్మలేదని శాస్త్ర ప్రమాణము. వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు శ్రీవారి ఆలయంల అన్ని ఏర్పాట్లు చేసినట్లు చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి. శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమి షనర్ అన్నపూర్ణ వివరించారు. కాగా ధనుర్మాసోత్సవాల్లో భాగంగా జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 4 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వారదర్శనం ఉంటుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయం అధికారులు వెల్లడించారు. క్యూలైన్‌లలో పెద్ద సంఖ్యలో వాలంటీర్లు ప్రత్యేక దుస్తుల్లో ఉంటారని, అదనపు సిబ్బంది, వివిధ శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పెద్దసంఖ్యలో సీసీటీవీ కెమెరాలను అమర్చడం జరుగుతు oదని, భక్తుల సౌకర్యార్థం శీఘ్రదర్శనం, దర్మదర్శనం, క్యూలైన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ మరుగుదొడ్ల ఏర్పాటు, మంచినీటి వసతి ఏర్పాటు, ఆలయాన్ని విద్యుత్‌దీపాలను అలంకరణలు చేయడం జరిగిందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని దర్శించుకుని స్వామికృపకు పాత్రులు కావాలన్నారు.

## నాగారం సెరినిటి పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నాగారం సెరినిటి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కరస్పాడెంట్ నోముల జంగిరెడ్డి



నాగారం సెరినిటి పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవ వేడుకల దృశ్యం

**కీసర, డిసెంబరు24. ప్రభాతవార్తః** ప్రపంచ మానవాళికి సేవాతత్పరతను, శాంతిని భోదించిన ఏసుక్రిస్తు బోధలు సర్వమానవాళికి ఆదర్శప్రాయమని సెరినిటి పాఠశాల కరస్పాడెంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. బుదవారం పాఠశాల ఆవరణలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు కీసర మాజీ జడ్పిటిసి ముప్పు రాంరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**స్వయం పాలనా దినోత్సవం:**

విద్యార్దులు చిన్నతనంలోనే బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడం వలన భవిష్యత్ జీవనానికి బాగా ఉపయోగకరంగా ఉంటుందని సెరినిటి పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. విద్యార్దులే ఉపాధ్యాయులై విద్యాబోధన చేయడం పాఠశాల నిర్వహణ చేయడం ఆనందోత్సాహలతో తమ పాత్రలలో ఇమిడి పోయి కర్తవ్యం నిర్వహించారు. అనంతరం పాఠశాలలో చిన్నారుల ఆటపాటలు, ఆనందోత్సహలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత, ఉపాధ్యాయులు, విద్యార్దుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## మాడుగుల మండల కేంద్రంలోని సెంట్ మేరీ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు







ఘట్‌కేసర్‌లోని గోస్పెల్ లోకల్ చర్చీ

## క్రిస్‌మస్‌కు ప్రార్థనా మందిరాలు ముస్తాబు

**ఘట్‌కేసర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో క్రిస్‌మస్‌కు చర్చీలను ముస్తాబు చేశారు. గురువారం క్రిస్‌మస్ సందర్భంగా ఘట్‌కేసర్, గాంధీనగర్, బాలాజీనగర్, ఎన్ఎఫ్‌సీనగర్, కొండాపూర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, లింగాపూర్, అవుషాపూర్, అంకుశాపూర్ తదితర కాలనీల్లో చర్చీలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం అర్ధరాత్రి క్రైస్తవులు చర్చీలకు వెళ్లి ప్రార్థణలు చేశారు. బిషప్‌లు, ఫాస్టర్లు ఏసుక్రీస్తు జీవితం, బోధనలు వినిపించారు. చర్చీల్లో క్రిస్‌మస్ ట్రీ, ఏసు జనన బొమ్మలు, నక్షత్రం ప్రదర్శన ఏర్పాటు చేశారు. క్రైస్తవులు తమ ఇళ్లపై నక్షత్రపు లైట్లను ప్రదర్శించారు. ఘట్‌కేసర్ పట్టణంలో క్రిస్‌మస్ అలంకరణ వస్తువులు, నక్షత్రాలు, ఎక్స్‌మాస్‌ట్రీలు, దుస్తులు, కేకుల విక్రయాలు జోరుగా జరిగాయి. సోషల్ మీడియా ద్వారా క్రైస్తవులు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గురువారం క్రిస్‌మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చర్చీలలో నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.



మరియాపురంలో విద్యుత్ కాంతులతో ముస్తాబైన చర్చి

## క్రిస్మస్‌కు ముస్తాబైన మరియాపురం చర్చి

**షాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని షాబాద్ మండల పరిధిలోని మరియాపురం చర్చి క్రిస్మస్ శోభను సంతరించుకుంది. విద్యుత్ దీపాలతో అం దంగా అలంకరించారు. భక్తులు చర్చిలో ప్రార్థనలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చర్చిని విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా ముస్తాబుచేశారు. మండలంలోని మరియాపురం, షాబాద్, కేశవగూడ, మద్దూర్, బోనగిరిపల్లి, రేగడిదోస్వాడ లతో పాటు వివిధ గ్రామాల్లో చర్చిలను క్రిస్మస్ కోసం అలంకరించారు.